వైసీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గుమ్మా యల్లేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని అసానా బాద్ గ్రామా నికి చెందిన గుమ్మ యల్లేష్ వైయస్సార్ సిపి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. తనకు వైయస్సార్ సీపీలో ముఖ్యమైన పదవిని ఇచ్చేందుకు సహకరించిన రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మ యల్లేష్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పదవి చేపట్టిన ఇరువురికి మిత్రులు, శ్రేయోభి లాషులు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి యూత్ ఆధ్వర్యంలో యూత్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్, మార్కాపురం శాసనసభ్యులు సభ్యులు కేపీ నాగార్జునరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం క్రిస్మస్ కేకును మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. యూత్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా కరీంనగర్‌కు చెందిన అగస్టిన్ వాక్య సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి యూత్ డైరెక్టర్ డాక్టర్ జి లీనా గ్రేస్, పాస్టర్ సిహెచ్ ఏసుదాసు, చర్చి ప్రెసిడెంట్ జి జైపాల్, ఉపాధ్యక్షులు జాన్ వినయ్ కుమార్, కార్యదర్శి ఎస్ ప్రభుదాస్, కోశాధికారి డి రమేష్ బాబు త్రిపురాంతకం తాసిల్దార్ వి కిరణ్, తర్లపాడు ఎంఈఓ సుజాత, పాల్గొన్నారు.

ఐదవ రోజు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-గిద్దలూరు : అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె 5వ రోజు కొనసాగింది. శనివారం సమ్మె శిబిరం నుండి గిద్దలూరు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేసి గిద్దలూరు సిఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ నెల 14వ తేదీన అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తూ సిఐ దేవ ప్రభాకర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె యమ్ డి ఇబ్రహీం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు డి.స్వర్ణ, ఏ.మున్నా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ అంగన్ వాడీ సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని విరమించాలని, చర్చల పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని అన్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని అన్నారు. ఈ సమ్మెలో గిద్దలూరు,కొమరోలు,రాచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న బేస్తవారిపేట ఐసీడీ ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీలకు మండల యూటీఎఫ్, ఎస్ ఎస్ ఏ సిబ్బంది తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిరుపతి రావు, షేక్ అన్వర్, వెంకన్న, యూటీఎఫ్ నాయకులు, ఎస్ ఎస్ ఏ (ఎంఆర్సీ) సిబ్బంది, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, కంబం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా లు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్సై బి. నరసింహారావు అన్నారు. నో యాక్సిడెంట్ డే కార్య క్రమంలో భాగంగా మండలంలోని పందిళ్లపల్లి టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప రాదని, మితి మీరిన వేగం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.

పాలు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : కాస రఘునాథ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన దోర్నాలలో రఘునాథ్‌రెడ్డి మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆస్పటల్ నందు రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. అలాగే బీద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, యాక్కంటి వెంకటేశ్వర రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మిరెడ్డి, కాసా రఘురాం రెడ్డి మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల బాదుడు వైసీపీ ప్రభుత్వం పోవాలి

- బాదుడు రెడ్డిగా మారిన జగన్‌రెడ్డి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : తాము అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడంతో పాటు పేదలకు ప్రభుత్వంగా పనిచేస్తామని ఎన్నికల్లో పదేపదే వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన జగన్ గత ఐదు సంవత్సరాల పాలన కాలంలో వైకాపా పన్నుల భారం ప్రభుత్వంగా నిరూపించుకుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య విమర్శించారు. మార్కాపురం డివిజన్ సీపీఐ శాఖ కార్యదర్శుల వర్క్‌షాపు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పన్నుల రూపంలో వందల కోట్ల రూపాయలను ప్రజలపై భారం మోపిందని ఫలితంగా అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిమెంటు, ఇసుక ఉక్కు పెట్రోలు, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయని ఫలితంగా భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు ఛార్జీలు ఎనిమిది సార్లు పెంచారని దీంతో బిల్లులు చెల్లించలేక పేదలు విద్యుత్ కనెక్షన్లు తొలగించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే మద్యాన్ని దశల వారీగా తొలగిస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం మీద ఆదాయం లేకపోతే రాష్ట్ర ప్రభుత్వమే లేదన్నట్లుగా మద్యం వ్యాపారాన్ని 34 వేల కోట్ల రూపాయలకు తీసుకెళ్లారని తీవ్రంగా విమర్శించారు. అలాగే మరో 950 కోట్ల రూపాయల మేరకు ఆస్తిపన్నులు పెంచారని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చింది గోరంత అయితే బాదుడు మాత్రం కొండంతగా ఉందని అలాగే చాక్లెట్లు ఇచ్చి నక్లీస్ లాక్కున్నట్లుగా ఉందని ఈశ్వరయ్య విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని విమర్శించారు. తాము అధికారం లోకి వస్తే సంవత్సరం లోపు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని చెప్పిన జగన్ అధికారం లోకి వచ్చి ఐదు సంవత్స రాలు అవుతున్నప్పటికీ నిర్మాణ పనుల్లో ఎక్కడా పురోగతి లేదని విమర్శిం చారు. ముంపు గ్రామ బాధితు లకు నేటికీ ఆర్‌ఆర్ ప్యాకేజీ అందించలేదని దీంతో వారంతా తీవ్ర ఆందోళ చెందుతున్నారని అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు బాధితులకు ఇప్పటికైనా ఆర్‌ఆర్ ప్యాకేజీ అందించాలని అలాగే ప్రాజెక్టు నిర్మాణ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్క్‌షాపులో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం, వైపాలెం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కేవీ కృష్ణగౌడ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు టీసీహెచ్ చెన్నయ్య, త్రిపురాంతకం మండల సీపీఐ కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పనితీరు మెరుగుపరుచుకోవాలి

జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి : అధికారులు వారి పనితీరును జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమన్నారు. దర్శి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకొని వాడి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. శాఖల వారీగా సంక్షించారు పనితీరు సరిగాలని మందలించారు. మిచాంగ్ తుపాను తాకిడికి దెబ్బతిన్న పంట పొలాలు అంచనా వేయాలని అన్నారు. అదేవిధంగా నాడు నేడు పళ్ళను తొలిగతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీపీ గొల్లపల్లి సుధారాణి ఎంపీడీవో హనుమంతరావు వైస్ ఎంపీపీ లో సోము దుర్గారెడ్డి కొరివి ముసలయ్య పంచాయతి సర్పంచులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో తల్లీ పిల్లల వైద్య నిపుణుల పెంపుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో తల్లీ పిల్లల (ప్రసూతి) వైద్య నిపుణుల కొరత అధికంగా ఉండుటకు కారణాలు మరియు ఖాళీలు భర్తీ చేయుటకు ప్రభుత్వ చర్యల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు.దీనికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవీయ సమాదానమిస్తూ ప్రజారోగ్య సేవలు కల్పనలో కేంద్రం ప్రాథమిక,ద్వితీయ,తృతీయ,3 అంచెల విధానాన్ని అనుసరిస్తున్నదని, ప్రాథమిక స్థాయిలో ప్రాథమిక చికిత్సా కేంద్రాలు మరియు ప్రత్యేక సంరక్షణకు సిఫార్సుపై రోగులను ద్వితీయ,తృతీయ స్థాయిలలోని వైద్యశాలలు వైద్య సదుపా యాలను అందిస్తాయని మరియు తల్లీ,పిల్లల (ప్రసూతి) వైద్య నిపుణులను కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో నియమించడం జరిగిందని తెలిపారు.దేశం మొత్తం గ్రామీణ ప్రాంతాలలో 1,414 తల్లీ,పిల్లల (ప్రసూతి) వైద్య నిపుణులు మరియు 2,518 మంది శిక్షణ ఇవ్వబడిన యం.బి.బి.ఎస్. డాక్టర్లు పనిచేయుచున్నారని, 38,917 మంది అన్ని శాఖలలో వైద్య నిపుణులు పనిచేయుచున్నారని మరియు ప్రాథమిక చికిత్సా కేంద్రాలలో కూడా ముందుగా నిర్ణయించిన తేదీలలో వైద్య నిపుణులు పనిచేయుచున్నారని తెలిపారు. డాక్టర్ల కొరత తీర్చుటకు 96,989 డాక్టర్ల సీట్లు మరియు 319 మెడికల్ కాలేజీలను పెంచడం జరిగిందని తెలిపారు. ప్రజారోగ్యం, వైద్యశాలల నిర్వహణ రాష్ట్రాల అంశమైనను, నేషనల్ హెల్త్ మిషన్ క్రింద కేంద్ర ఆరోగ్య - కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు ఆర్థిక సహాయం మరియు సాంకేతిక మద్దతు అందజేయడంతోపాటు గ్రామీణ,మారుమూల ప్రాంతాలలో పనిసేచే వైద్య నిపుణులకు కటిన ప్రాంత జీతం, గౌరవ వేతనం, ద్రవ్యేతర ప్రోత్సాహాలు మరియు ప్రత్యేక ఆకర్షణ జీతం కూడా అందజేస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-కనిగిరి : నిరాదరణకు గురైన వితంతువులు, వృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి తమ వంతు సాయం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆర్డిఓ పాలపర్తి జాన్ ఇర్విన్ పేర్కొన్నారు. శనివారం స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి సుధీర్ బాబు అధ్యక్షతన కనిగిరి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లోని నిరుపేద వృద్ధులకు, వితంతువులకు 500 మందికి చలికి ఇబ్బంది పడకుండా ఉండాలని తన తల్లిదండ్రులు మోహన్ రావు, కృపమ్మ జ్ఞాప కార్థం రగ్గుల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డిఓ పాలపర్తి జాన్ ఇర్విన్ మాట్లాడుతూ నిరుపేదలకు, నిరాశ్రయులకు గుర్తించి నేనున్నాను మనోధైర్యం కలిగిస్తూ నిరంతరం పేద ప్రజలకు ఆకలి నిత్యవ సరవ అవసరాలు ఇస్తూ వారి అవసరాలు తీర్చే సుధీర్ బాబు సేవలు అభినంద నీయమన్నారు. డిఎస్పి ఆర్. రామరాజు మాట్లాడుతూ సొంత బిడ్డలే ఆస్తులు కోసం తల్లిదండ్రులను చిత్రహింసలు గురి చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు. తల్లి దండ్రులను భారం అనుకుని వృద్ధాశ్రమంలో ఉంచటం బాధాకరమన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కనిగిరి నియోజకవర్గంలో నిరాశ్రయులైన వితంతువులకు, వృద్ధులకు సాయం చేయటంతోపాటు రక్తదానం నిర్వహిం చడం అభినందించే విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాధవరావు, స్నేహ హస్తం సభ్యులు మరియు వాలంటీర్స్ మమత, రమణ పాస్టర్స్ రాజు ఏసుదాసు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లో చేర్చాలి

- ఎస్ డి.సర్దార్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు రిమ్స్ లో అదేవిధంగా జిల్లాలోని వివిధ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్,పారిశుధ్య, సెక్యూరిటీ ,పెస్ట్ కంట్రోల్ వర్కర్స్‌ను ఆ ప్కా స్ లో చేర్చాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యస్ డి సర్దార్ డిమాండ్ చేశారు. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఆయన మాట్లాడుతూ ఒంగోలు రిమ్స్ లో పారిశుద్ధ్యాన్ని నిర్వహిస్తున్న ఏజిల్ కాంట్రాక్టును రద్దు చేయాలన్నారు.శానిటరీ, సెక్యూ రిటీ,పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ప్రతినెల 7వ తేదీన జీతాలు ఇవ్వాలని, సంవత్సరమునకు రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, మూడు షిఫ్టులు ల విధానం అమలు చేయాలని, రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు వేయాలని, సంవత్సరానికి వేతనంతో కూడిన పండుగ జాతీయ వారాంతపు సెలవులు ఇవ్వాలని, కార్మికులకు విశ్రాంతి గదిని ఏర్పాటు చేయాలని, మహిళా కార్మికులకు డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు సూపర్వైజర్లు వేధింపులు ఆపాలని, గుర్తింపు కార్డులు, అపాయింట్మెంట్ కార్డులు, వెంటనే ఇవ్వాలని చెప్పి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను వెంటనే రిమ్స్ యాజమాన్యం, జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని కార్మికులు కు న్యాయం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కాకపోతే విధి లేని పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఈ దీక్షలకు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యనియన్ జిల్లా కార్యదర్శి పోలేరయ్య గారు తమ సందేశం వచ్చి మద్దతు తెలిపారు. ఈరోజు నిరాహార దీక్షలో ఎం కుమారి, ఎస్ సురేఖ, ఎస్ సౌజన్య, ఎస్ కే పర్వీన్, డి సుబ్బారావు, ఎస్కే బైరాగి, సిహెచ్ రత్నం రాజు, టి సురేఖ, ఎల్ మనీ, ధనలక్ష్మి, పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెంపూడి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని

విశాలాంధ్ర-పామూరు : పీసీ పల్లి మండలం వెంగళాపురం గ్రామ వాస్తవ్యులు అలవలపాడు మాజీ సర్పంచ్ వడ్డెంపూడి శ్రీను, వెంకటరమణ దంపతుల కుమార్తె స్వప్న, నాగరాజు ల వివాహ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వివాహ వేడుకల్లో పీసీ పల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ గుదే వీరయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వడ్డెంపూడి వెంకటసుబ్బయ్య, (గుత్తా) వడ్డెం పూడి చిన్న, మాజీ కార్పొరేటర్ కొంపల్లి మాల కొండయ్య వేణుగంటి సోమయ్య, పరిమి వెంకటరావు, పరిమి ఈశ్వర్, గుదే నాగేశ్వరరావు లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

పెద్దారవీడు చెందిన పలువురి నాయకులకు జిల్లా కమిటీలో స్థానం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలానికి చెందిన పలువురి వైసీపీ నాయకులకు వివిధ జిల్లా కమిటీలలో స్థానం లభించింది. మండలంలోని తంగరాలపల్లికి గ్రామానికి చెందిన జిల్లా వైసీపీ బీసీ సెల్ కార్యదర్శిగా తోకల ఆవులయ్య యాదవ్‌ను, పుచ్చకాయ పల్లి గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ జాయింట్ సెక్రెటరీగా పండి గురవయ్యను,బద్వీడు గ్రామానికి చెందిన జిల్లా దివ్యాంగుల జాయింట్ సెక్రెటరీగా కంచర్ల కేశయ్యను,తంగిరాలపల్లి గ్రామానికి చెందిన చెందినజిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీగా లింగాల అచ్యుతరావును, దేవరాజుగట్టు గ్రామానికి చెందినజిల్లా పబ్లిసిటీ జాయింట్ సెక్రెటరీగా నందిరెడ్డి రఘును, జిల్లా పంచాయతీ రాజ్ కమిటీ జనరల్ సెక్రెటరీగా కొత్తపల్లి గ్రామానికి చెందిన దండ రామకృష్ణారెడ్డి, బద్వీడు గ్రామానికి చెందిన జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా కంచర్ల చిన్న కేశయ్య గౌడ్‌లు నియమితులయ్యారు. పార్టీలో మాకు ముఖ్యమైన పదవులను ఇవ్వడానికి సహకరించిన రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.పదవి చేపట్టిన ఇరువురికి మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

నిరుపేద విద్యార్థులు విద్యలో రాణించాలి

స్టడీ మెటీరియల్స్ పంపిణీలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు బుజ్జి

విశాలాంధ్ర-తాళ్లూరు : నిరుపేద విద్యార్థులు విద్యలో రాణించి పై స్థాయికి వెళ్లడానిమే బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఆదం షరీఫ్ (బుజ్జి) అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అరుణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శనివారం ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సహాయ సహకారాలతో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి చదివే విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే ఆదం షరీఫ్ (బుజ్జి) మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్టడీ మెటీరియల్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ చేశారు. జిల్లాపరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు విద్యార్థులు, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ టి రాజశేఖర్ రెడ్డి ,గ్రామ వైసిపి నాయకులు గుజ్జుల యోగి రెడ్డి, గుజ్జుల తిరుపతిరెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : అంగనవాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టిన ఉద్యోగులపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్త, హెల్పర్ సమ్మెలో కొనసాగుతుండగా అత్యుత్సాహం ప్రదర్శించి అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల అంగనవాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కే సురేష్‌కు ఫిర్యాదు చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలను అంగన్వాడీ టీచర్‌కు సంబంధం లేకుండా తాళాలు పగల గొట్టి సచివా లయం ఉద్యోగులు ప్రైవేటు వ్యక్తులు స్వాధీనం చేసుకోవడం దుర్మార్గపు చర్యని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల మధ్య వివాదాలు సృష్టించడానికి, సమ్మె విచ్ఛి నానికి ప్రయత్నం చేస్తుందని అంగన్వాడి సమస్యలు పరిష్క రించలేని ప్రభుత్వం సెంటర్స్‌ని ఎలా నిర్వహిస్తారన్నారు.

దారపనేని అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్ల గూడూరు పంచాయతీ పాకాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు శనివారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, రాయవరపు శ్రీకాంత్ చౌదరి ఆధ్వ ర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దీక్షతో మాలలు ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ, పూజలు చేసే అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయటం వలన ఎంతో పుణ్యఫలం సిద్ధిస్తుందని, దానము లలో కెల్లా అన్నదానము మహా పవిత్రమైనదని దారపనేని పేర్కొ న్నారు. పాకాల గ్రామంలో అయ్యప్ప మాలలు ధరిం చిన స్వాములకు ఒకరోజు భిక్ష ఏర్పాటు చేయడం అభినంద నీయమని రాయవరపు శ్రీకాంత్ చౌదరి, అయ్యప్ప స్వాములు దారపనేని ని ప్రశంసించారు.

IN THE COURT OF THE VIIᵀᴴ Addl. DISTRICT JUDGE COURT, ONGOLE

E.P.No. 625/2021

ARBITRATION CASE NO : 122/2019

M/s. Shriram City Union Finance Chirala, Rep.by its G.P.A. Holder **P. Sreenu Basha,** S/o. Khasim Khan, aged about 47 years ...DHR/Claimant

Vs

Chappidi Ramakrishna & Others ...J.Drs./Respondents

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు నందు **తేది.22/12/2023** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్తిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **22/12/2023** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్తి షెడ్యూలు : Prakasam District, Chirala Sub District, Vetapalam Mandalam, Challareddypalem Panchayat, Naiyunipale Village, Sy.No.341/2A, Ac 1.09 cents of dry land and **bounded by : East :** Land of B. Mohan Rao, **West :** Land of P. Seshaiah, **North :** Land of Raju, **South :** Donka. **with in the above boundries an extent of Ac.1.09 cents of land.**

DHR VALUE : Rs. 7,00,000/-
AMINA VALUE : Rs. 25,00,000/-
వాయిదా తేది : 22/12/2023

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

18న జగనన్న ఆరోగ్యశ్రీ మెగా క్యాంప్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండల ఎంపిడిఓ కార్యాలయం నందు 18.12.2023 న ఉదయం 11.00 గంటలకి జగనన్న ఆరోగ్యశ్రీ మెగా క్యాంప్ నిర్వహించబడునని ఎంపీడీవో నాసర్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్ ప్రారంబిస్తారని ఎంపీడీఓ తెలిపారు. మండల పరిషత్ దోర్నాల వారి అధ్యక్షతన జరుగును కావున మండల స్థాయి అధికారులు అందరు, ఎంపీటీసీ సభ్యులు జడ్పీటీసీ సభ్యులు హాజరు కావలసినదిగా తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులకు ఓబుల్ రెడ్డి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తాటికొండ శ్రీనివాసులు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి పిల్లలకు ప్రముఖ వ్యాపారవేత్త కడప ఓబుల్ రెడ్డి రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వీరపనేని పెద్దన్న ఏనుగంటి నాగేంద్రబాబు ముప్పవరపు మాచర్ల కోమటిగుంట్ల వీరయ్య గుంటగాని జోసెఫ్ మూలె సత్తిరెడ్డి వీరపనేని నానిబాబు గోడ చలమయ్య పరిమి వెంకటేశ్వర్లు కూరపాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రాజానగర్‌లో గుంద్రెడ్డిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దూదేకుల నరసింహులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణం టీడీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్య వైజ్ఞానిక సదస్సుకు టీడీపీ నేతల విరాళాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : నేడు కనిగిరిలో జరగనున్న ప్రకాశం జిల్లా ఉపాధ్యాయుల విద్య విజ్ఞాన సదస్సుకు తెలుగుదేశం పార్టీ నేతలు శనివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విరాళాలు ఇచ్చారు. విరాళాలు ఇచ్చిన వారిలో ప్రముఖ వ్యాపారవేత్త కడప ఓబుల్ రెడ్డి రూ 10 వేలు ముప్పవరపు మాచర్ల రూ 5 వేలు పువ్వాడి నాగరాజు రూ.5 వేలు కరణం గంగయ్య రూ.3 వేలు రూపాయలు విరాళం ప్రకటించారు. వీరికి మండల ఎస్టియు నాయకులు జి.నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య వీరపనేని పెద్దన్న కడప ఓబుల్ రెడ్డి ముప్పవరపు మాచర్ల కోమటి కుంట్ల వీరయ్య గుంటగాని జోసెఫ్ మూలె సత్తిరెడ్డి ఎరుపునేని నానిబాబు చొప్పవరపు మాల్యాద్రి మూలె మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రసూల్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రసూల్ నియమితులైనారు. తనకు వైయస్సార్ సీపీలో ముఖ్యమైన పదవిని ఇచ్చేందుకు సహకరించిన రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రసూల్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పదవి చేపట్టిన ఇరువురికి మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

మతోన్మాద ప్రమాదాలను ప్రతిఘటించండి

విశాలాంధ్ర-ఒంగోలు : సిపిఎం ఒంగోలు నగర పార్టీ సభ్యుల శిక్షణ తరగతులు సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినాయి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ రఘు మాట్లాడుతూ హిందుత్వ మతోన్మాద ప్రమాదాల్ని ప్రజలు ప్రతికటించాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో మతోన్మాద ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. దేశంలో జరుగుతున్న మతోన్మాద దాడులను, హత్యలను, అత్యాచారాలను వ్యతిరేకించాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని తెలిపారు. భారతదేశం ప్రజాతంత్ర, సార్వభౌమ, లౌకిక రాజ్యాంగ దేశమని తెలిపారు.అనేక భాషలు, మతాలు, కులాలు కలగలిపిన దేశం మనదని ప్రతి వారి హక్కుని స్వేచ్ఛని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు హిందూ జాతీయ వాద భావాలను, నైతికతను పరిచయం చేసేందుకుగాను విద్యాసంస్థలకు వరుసగా కొత్త కొత్త సర్క్యులర్లను పంపిస్తున్నారని తెలిపారు. స్వేచ్ఛగా అందరిని కలుపుకొని పోవడానికి ప్రాధాన్యతను ఇవ్వడంలో భారతదేశం గొప్పతనం ఉందని తెలిపారు. కానీ హిందూ జాతీయ వాదానికి ఇది నచ్చడం లేదని తెలిపారు. కులం, మతం, పుట్టుక ఆధారంగా ఉన్న ప్రాచీన కాలపు విలువలను, నేటి సమాజానికి గీటురాయిగా అందించాలనేదే వారి ఆలోచన అని తెలిపారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను, సంస్థలను, నిర్వీర్యం చేస్తూ తన గుప్పెట్లో బంధిస్తుందని తెలిపారు. ఎన్నికల వ్యవస్థను పారదర్శకంగా, స్వాతంత్రంగా వ్యవహరించే దిశగా ఉండేలా చేయాలన్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- అంగన్వాడీల సమ్మెకు సీపీఐ, ఏఐటీయూసీ, బీకేఎంయూ, ఏఐవైఎఫ్ మద్దతు
- అంగన్వాడీల దీక్షా శిబిరం వద్ద మద్దతు ప్రకటించిన సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు, ఆశ వర్కర్లకు సిపిఐ అనుబంధ సంఘాలైన ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, బికేఎం యు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు తెలిపారు. శనివారం సమ్మెలో ఉన్న అంగన్వాడీల శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలిపి మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో అంగన్వాడీలను అక్కున చేర్చుకుంటా, ఆశా వర్కర్ల ఆశలను తీరుస్తా అని చెప్పి అధికారం వచ్చిన తర్వాత మాట తప్పిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని ఆయన అన్నారు. కనీస వేతనం ఇవ్వాలని న్యాయపరమైన డిమాండ్లతోటి అంగన్వాడీలు పోరాటం చేస్తుంటే సచివాలయ ఉద్యోగస్తులతోటి అంగన్వాడీ కేంద్రాలు నడపడం ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చకపోతే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని ఆయన హెచ్చరించారు. మద్దతు ప్రకటించిన వారిలో బికే ఎం యు రాష్ట్ర కమిటీ నెంబర్ జూపల్లి కోటేశ్వరరావుఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోట శెట్టి హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో క్విస్ ఉద్యోగి మృతి

- న్యాయం చేయాలంటూ రిమ్స్ ఎదుట కుటుంబ సభ్యుల రాస్తారోకో
- మద్దతు పలికిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఒంగోలు : క్విజ్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న కంకణాల చిరంజీవి(35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కళాశాల సమీపంలో రోడ్డుపై నడిచి వస్తున్న చిరంజీవిని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో చిరంజీవి అక్కడికక్కడే మృతి చెందారు. కిస్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న విల్లాస్ వద్ద వేగంగా వస్తున్న ఇసుక లారీ గుద్దింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతి చెందిన చిరంజీవికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం చిరంజీవి మృతదేహాన్ని రిమ్స్ కు తరలించారు. అయితే చిరంజీవి కుటుంబ సభ్యులు చిరంజీవి కుటుంబానికి న్యాయం చేయాలని, చిరంజీవి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రిమ్స్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. వీరికి తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా మద్దతు పలికారు. దీంతో ట్రిమ్స్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దాదాపుగా రెండు గంటలకు పైగా ట్రాఫిక్కు విడిచిపోయింది.

ప్రయాణికులు పట్ల ఆర్టీసీ కండక్టర్ దురుసు ప్రవర్తన



విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రయాణికులే ఆర్టీసీకి ఆస్తి అలాంటి ప్రయాణికుల పట్ల కండక్టర్ దురుసుగా ప్రవర్తించిన ఘటన మండలంలోని పెద్ద అలవలపాడు బస్టాండ్ లో జరిగింది వివరాల్లోకి కనిగిరి డిపోకు చెందిన హయర్ బస్ ఏపీ 27టిజెడ్ 0872 మధ్యాహ్నం 03 గంటల 30 నిమిషాల సమయంలో పెద అలవలపాడు బస్టాండ్ లోకి వచ్చింది అప్పటికే ఓ ప్రయాణికుడు భుజంపై 50 కిలోల బియ్యం బస్తాలు ఎత్తుకొని ఉన్నాడు. డబల్ డోర్ బస్ కావడంతో ఓ పక్క ప్రయాణికులు దిగుతుండగా మరోపక్క బరువును ఆపుకోలేక బియ్యం బస్తా లగేజ్ ను బస్సులో వేస్తుండగా నేను ఆగమంటే ఎందుకు వేస్తున్నావ్ నేను వేసుకోమన్నప్పుడే వేసుకోవాలి అంటూ దురుసుగా ప్రవర్తించారు. కండక్టర్ ప్రవర్తనతో ప్రయాణికుడు అవాక్కయ్యాడు. బరువు ఆపుకోలేక వేశాను అని పలుమార్లు ప్రయాణికులు చెప్పుకున్నప్పటికీ కండక్టర్ ఇష్టారాజ్యంగా ప్రవర్తించడంతో ప్రయాణికుడు వాపోయాడు. ఈ తతంగం జరుగుతుండగానే కనిగిరిలో ముగ్గురు మహిళలు అదే బస్సు ఎక్కి రూ 200 రూపాయల నోటు ఇచ్చి మూడు టికెట్లు తీసుకున్నారు టికెట్లకు చెల్లించి 60 రూపాయలు పోను 140 రూపాయలు టికెట్ వెనుక భాగంలో కండక్టర్ రాశారు. పెద్ద అలవలపాడులో బస్సు దిగిన వెంటనే ప్రయాణికులకు చిల్లర ఇవ్వకుండా అమాంతం బస్సు ముందుకు వెళ్లిపోయింది. వెనక ప్రయాణికులు కేకలు వేస్తున్నప్పటికీ ఆగకుండా వెళ్ళిపోవడంతో చేసేదేం లేక మహిళలు వెళ్లిపోయారు. ఆ బస్సు కందుకూరు వెళ్లి మరలా తిరిగి పెద్ద అలవలపాడు వచ్చేంతవరకు ప్రయాణికులు సుమారు రెండున్నర గంటల పాటు ఎదురుచూసి చిల్లర తీసుకున్నారు అదే దిగినప్పుడే ఇస్తే ఇంత ఇబ్బంది పడే వాళ్ళం కాదని ప్రయాణికులు వాపోయారు. ఈ విషయంపై విశాలాంధ్ర రిపోర్టర్ కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ ను సంప్రదించగా ఆ కండక్టర్ తో మాట్లాడతామని వివరణ ఇచ్చారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణికుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్న కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు.

నిత్యాన్నదాన కేంద్రం ప్రారంభించిన అడిషనల్ ఏఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఆ పన్నులను ఆదుకోవడంలో శివం ఫౌండేషన్ మరో మైలు రాయిని దాటిందని అడిషనల్ ఏ ఎస్ పి అశోక్ బాబు అన్నారు. ఒంగోలు సంతపేట లోని వెంకయ్య స్వామి గుడి లైన్‌లో ఏర్పాటు చేసిన శివం కాశి నాయన నిత్యాన్నదాన క్షేత్రం ను ట్రాఫిక్ డిఎస్పి విక్రమ్ శ్రీనివాసరావు తో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా కాశీనాయన గుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. ఐదు సంవత్సరాలుగా వేలాదిమంది ఆకలిని తీరుస్తున్న శివం పౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరిని వారు అభినందించారు. ఇప్పటికే మొబైల్ క్యాంటీన్ ద్వారా ఒంగోలులోని పలు కూడళ్ళలో అన్నదానంతో పేదల ఆకలితీరుస్తూ నగర ప్రజలకే కాకుండా చుట్టుపక్క ప్రాంతాలకు కూడా శివం ఫౌండేషన్ సేవలు ఇప్పటికే విస్తృతం కాబడ్డాయని అన్నారు. ఈ నేపథ్యంలో సంతపేటలో నిత్యాన్నదానం కార్యక్రమం పెట్టి తన గొప్ప మనసును చాటుకున్నాడని ఏ ఎస్ పి అశోక్ బాబు అన్నారు. ధనవంతులు కూడా చేయలేని ఇటువంటి గొప్ప మానవతా కార్యక్రమాన్ని గొల్లపూడి శ్రీహరి చేపట్టడం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గొల్లపూడి శ్రీహరి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తన గొప్ప మనసుని చాటుకున్నారని ట్రాఫిక్ డిఎస్పి విక్రమ్ శ్రీనివాసరావు అన్నారు. శివం పౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ కార్యక్రమం ప్రజలు కూడా గుర్తించి సహాయ సహకారాలు అందించినట్లయితే నిత్యాన్నదాన కేంద్రం పది కాలాలపాటు పేదల ఆకలిని తీరుస్తూ ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. శివం ఫౌండేషన్ సభ్యులు మారెళ్ళ సుబ్బారావు, స్థల దాత నీరుకొండ విజయలక్ష్మి, కోసూరి శ్రీదేవి,మండవ లావణ్య, కొల్లా మధు,మహిళా కమిషన్ మాజీ రాష్ట్ర సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి,కొమ్మి రమణయ్య,మండవ సుబ్బారావు, నూక తోటి శరత్ బాబు, మొగిలి దేవా మాచవరపు నాగాంజనేయులు, చిక్కాల కిరణ్ కుమార్, బి రామకృష్ణ భైరవేశ్వరానంద స్వామి పాల్గొన్నారు.

జిల్లా వైసీపీ యువజన ప్రధాన కార్యదర్శిగా భీమిరెడ్డి నాగమల్లేశ్వర్‌రెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన భీమిరెడ్డి నాగమల్లేశ్వర్ రెడ్డి రెండో పర్యాయం నియమితులయ్యారు. గత సంవత్సరం జిల్లా వైసీపీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. తనకు ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర యువజన అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షులు జంక వెంకట్ రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి ,దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తలకు తప్పనిసరిగా హెల్మెట్ (శిరస్త్రాణం) ధరించాలని ఆర్‌టిఓ అమర్ నాయక్ వాహనదారులకు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు తెన్నులపై ఆర్‌టిఓ నాయక్ శనివారం దేవరాజు గట్టు వద్ద గల జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అమర్ నాయక్, ఎంవీఐ మాధవరావు మాట్లాడుతూ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలు నడుపు వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హై స్పీడ్ రాష్ డ్రైవింగ్ చేయకూడదని, తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని సూచించారు. అలాగే మంచు కురిసే వేళలో వాహన చోదకులు అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని,ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, మద్యం మత్తు పదార్థాలు సేవించి, వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నడపకూడదని అన్నారు

ఆడుదాం ఆంధ్రాకు రూ.100 కోట్లు..ఎస్సీ, ఎస్టీ రిలీఫ్‌కు ఒక లక్ష లేవా?

విశాలాంధ్ర-కనిగిరి : ఆడుదాం ఆంధ్రకు రూ. 100 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో రిలీఫ్ ఫండ్స్ జగన్ ప్రభుత్వం రిలీజ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేశారు. శనివారం కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ ను కలిసి దళితుల భూముల సమస్యలపై నీలం నాగేంద్రం చర్చించారు. అలాగే సీఐ, డీఎస్పీని కలిసి కేసులపై చర్చిం చారు. కనిగిరి వచ్చిన నీలం నాగేంద్ర విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న దళితుల సంక్షేమ పథకాలు 27 రద్దు చేసిన జగన్ ప్రభుత్వం ఓట్లు వేసిన పాపానికి జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అలాగే అందరికీ ఇంగ్లీష్ మీడియం విద్య అంటూ ఎస్సీ ఎస్టీలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కీమును పథకాన్ని రద్దు చేసిన ద్రోణాచార్యుడు జగనన్నారు. కేంద్ర ప్రభుత్వం 50% నిధులు తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బాధితులకు ఇచ్చే ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్‌కు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది అన్నారు. సంవత్సరం కాలంగా ఎస్సీ, ఎస్టీ హత్యలు, హత్యాచారాలు జరిగిన తక్షణమే ఇవ్వవలసిన రిలీఫ్ ఫండ్ జిల్లా కలెక్టర్లు ఇవ్వటం లేదన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఇవ్వకుండా కుట్రతో సిఎఫ్ఎంఎస్ సిస్టం నుండి పిఎఫ్ఎంఎస్ కు రిలీజింగ్ ను మార్చింది అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా ట్రెజరీ నుండి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లులు ఇప్పుడు నేరుగా జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ రిలీఫ్లకు బటన్ నొక్కి విధానాన్ని జగన్ ప్రవేశపెట్టాడన్నారు. ప్రభుత్వ సలహాదారులకు ఓట్ల కోసం డైరెక్టర్లకు కులాల కార్పొరేషన్ల చైర్మన్లకు, డైరెక్టర్లకు కోట్లాది రూపాయలు పందారం చేస్తున్న జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రిలీఫ్ మాత్రం ఇవ్వడం లేదన్నారు.

ఓటరుగా నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు చెప్పారు. శనివారం స్థానిక మినీ స్టేడియం ప్రాంగణంలో ఓటు నమోదు. వినియోగంపై నిర్వహించిన అవగాహన (స్వీప్) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. యువత రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవడం ద్వారా సమాజానికి అవసరమైన, సరైన నాయకుడిని ఎన్ను కోవడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. 18 ఏళ్లు పూర్తి కాబోతున్న వారు కూడా ప్రాస్పెక్టివ్ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించి నదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమాజంలో జరుగు తున్న పరిణామాలను గమనిస్తూ ఉండాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఒంగోలు తహసీల్దార్ మురళి, జిల్లా ఎన్నికల విభాగ ఇన్చార్జి శ్రీనివాసరావు, వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని లక్ష్మీకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ఛైర్మన్ బి.వీ రామకృష్ణ హాజరై పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల పురోగతిని ప్రశంసిస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను తల్లిదండ్రులకు వివరించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్ బి.వి.రామకృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు గోపాలచారి, ఉపాధ్యాయులు ఎస్. రంగారెడ్డి, అభిగైల్, సచివాలయ సిబ్బంది. మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

వైసీపీ జిల్లా యూత్ సెక్రెటరీగా ప్రసన్నకుమార్

విశాలాంధ్ర- ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన గర్నెపూడి ప్రసన్నకుమార్‌కు వైయస్సార్ సిపి జిల్లా యూత్ సెక్రెటరీగా నియమితులైనారు. తనకు వైయస్సార్ సీపీలో ముఖ్యమైన పదవిని ఇచ్చేందుకు సహకరించిన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ జనరల్ సెక్రటరీగా మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన బద్రి వెంకటసుబ్బారెడ్డికి పదవి వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. పదవి చేపట్టిన ఇరువురికి మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

అంగన్‌వాడీల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంగన్వాడి కార్యాలయాల తలుపులకు వేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వెలిగండ్ల అంగన్వాడి నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం మండలంలోని అంగన్వాడి కార్యాలయం నందు ముందుగా అకాల మరణం చెందిన తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ చిత్రపటానికి బాల గురవమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ సీనియర్ నాయకులు జన విజ్ఞాన వేదిక కన్వీనర్ ఒంటిపెంట మాలకొండ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అకాల మరణం తీరనిలోటని లోటని అంగన్వాడి కార్యకర్తల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఇది సరైన విధానం కాదని వెంటనే వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చి సమస్యల తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు మండల నాయకులు రావెళ్ల మాల కొండయ్య, సోమిశెట్టి వెంకటలక్ష్మి గొర్రుముచ్చు సలోమి, తిరుపతమ్మ నాగేంద్రమ్మ ఆదిలక్ష్మి మరియమ్మ పాల్గొన్నారు.

డబుల్ రోడ్డుగా మార్చాలని మంత్రిని కోరిన ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : రోడ్లు మరుయు భవనాల శాఖ మంత్రి వర్యులు దాడిశెట్టి రాజా ని వెలగపూడి సెక్రటరెటరీ లో మంత్రి ఛాంబర్ నందు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసారు. పట్టణంలోని నెల్లూరు రోడ్డు మయూరి లాడ్జి నుంచి విరాట్ నగర్ జాతీయ రహదారి వరకు ఆర్ అండ్ బి సింగల్ రోడ్డు కావడంతో అనేక ప్రమాదాలు జరిగినవని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా వున్నాయని మంత్రి దృష్టికి ఆకుపాటి తీసుకువెళ్లారు. కనుక డబల్ రోడ్డు నిర్మాణమునకు నిధులు మంజూరు చేయాలని ఆకుపాటి మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల నారాయణ, పుప్పాల రామూర్తి, వల్లం విజయ్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక రావి ఆంజనేయులు వీధి, కర్నూలు రోడ్డులోని 'గుడ్ న్యూస్ మినిస్ట్రీస్' అంధుల పాఠశాలలో శనివారం సేవా కార్యక్రమం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ ఆర్ రామకృష్ణ ఆధ్వర్యంలో వారి కుమార్తె హనుమత్ లక్ష్మీ- ఆదిత్య దంపతుల 12వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇక్కడి అంధ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,కేకు కటింగ్,దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఇలా పెళ్ళి రోజులను ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమంగా నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ప్రజా రచయిత డాక్టర్ మొగిలి దేవ మాట్లాడుతూ.. సీనియర్ పాత్రికేయ నేత ఆర్కే చాలా ఏళ్ళుగా తన కుటుంబంలోని ప్రతి శుభ కార్యాలను ఈ అంధుల పాఠశాలలో చేయడం ఆనవాయితీ అన్నారు. అంధ విద్యార్థుల మధ్య వారికి సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ వారి కళ్ళల్లో ఆనందం నింపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,జగన్ మోహన్‌రావు, పాఠశాల నిర్వాహకులు మోహన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్దానం చర్యలు కనిగిరిలో చేపట్టండి

పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ వీరభద్రాచారి డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఫ్లోరోసిస్ నీటి కాలుష్యంతో,కిడ్నీ వ్యాధులతో సతమతమై అర్థాంత రంగా చావుకు దగ్గరవుతున్న కనిగిరి నియోజకవర్గ ప్రాంత ప్రజలను శ్రీకాకుళం జిల్లా ఉద్దానం లో చేపట్టిన నివారణ చర్యలు చేపట్టాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి. వీర భద్రా చారి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కనిగిరి ప్రాంతంలో మరణ మృదంగం వాయిస్తూ న్న కిడ్నీ వ్యాధుల నివారణ, నిర్మూలనకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని దీనిపై స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ,జిల్లా మంత్రులు జోక్యం చేసుకోవాలని అన్నారు. ఉద్దానంలో సకల సౌకర్యాలతో కిడ్నీ హాస్పిటల్ తోపాటు వంద కోట్లతో సుజలధార మంచినీటి ప్రాజెక్టును స్థాపించినట్లుగా కనిగిరి కేంద్రంగా కూడా చేపట్టాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు.ప్రతిఏటా వందలాది మంది మరణాలకు,వ్యాధి సోకిన వేలాదిమంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణంగా చర్యలు చేపట్టేందుకు స్థానిక నాయకులు జోక్యం చేసుకావాలని వీరభద్రాచారి కోరారు. పర్యావరణ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు బ్రాహ్మణ పల్లి లోక నాదం,పొద్దుటూరి భాస్కర్ పాల్గొన్నారు.